ప్రజాశక్తి

శనివారం 4 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

21 నుంచి కులగణన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న జనగణన త్వరలో ప్రారంభం కానుంది. 2011 జరిగిన జనగణన తరువాత మళ్లీ ఇప్పటి వరకు జరగలేదు. 2020లో కరోనా కారణంగా ఈ కార్యక్రమం వాయిదా పడింది. తరువాత వివిధ రకాల చట్టాలతో మైనార్టీలు, వలసదారులు ఆందోళనలతో వాయిదా పర్వం కొనసాగింది. గత రెండేళ్లుగా జనాభా లెక్కల్లో కులగణన జరగాలని ప్రధానంగా బిసి జనగణన చేయాలని వివిధ సంఘాల నుంచి డిమాండ్ వచ్చింది. రాష్ట్రంలో కూడా ఈ డిమాండ్ ప్రముఖంగా తెరపైకి రావడంతో ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించింది. ఈనెల 21 నుంచి కులగణన చేపట్టాలని శుక్రవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2011న జరిగిన జనభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 48.57 లక్షలుగా ఉంది. దాదాపు 13 ఏళ్ల తరువాత మళ్లీ జనాభా లెక్కలు చేపట్టనున్నారు. వీరిలో ఎస్‌సిలు 7.5 లక్షలు, ఎస్‌టిలు 2.89 లక్షలు ఉన్నట్టు అంచనావేశారు. గతంలో ఎస్‌సి, ఎస్‌టిల జనాభా నమోదు జరిగేది. ఇప్పుడు కొత్తగా బిసిల జనాభా కూడా లెక్కించాలని నిర్ణయించారు. బిసిల జనాభా 25 శాతం కాకుండా దాదాపు 30 నుంచి 35 శాతం పైన ఉంటుందని ఆయా సంఘాల నాయకులు చెబుతున్నారు. గత 13 ఏళ్ల కాలంలో ఎస్‌సి,ఎస్‌టిల జనాభా కూడా పెరిగిందనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన జీవనోపాధి, జనభాసమతుల్యత అన్న అంశాలపై గణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పేదరిక నిర్మూలనా పథకాలకు, మానవవనరుల అభివృద్ధికి, తారతమ్యాలు తగ్గించేందుకు, అసమానతలు రూపుమాపేందుకు కులగణన ఉపయోగపడుతుందని బిసి సంఘాలు చెబుతున్నాయి.

కొత్త జిల్లాల వారీగా వివరాల నమోదు?

వివిధ వివరాల కోసం సర్వే చేస్తున్న వాలంటీర్లు (ఫైల్)

2017లో ప్రజా సాధికారిక సర్వే ద్వారా ప్రభుత్వం కొంత సమాచారం నమోదు చేసింది. 2020 నుంచి వివిధ దశల్లో సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు ద్వారా ఇప్పటికే కొంత డేటాను ప్రభుత్వం సేకరించింది. తాజాగా చేపట్టనున్న కులగణనపై ఇంకా మార్గదర్శకాలు రాలేదని, త్వరలో వస్తాయని అధికారులు చెబుతున్నారు. కేవలం కుల గణననే కాదని, ఒక కుటుంబంలో ఉన్న సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలను నమోదుకు 2020లో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని దీని

2లో

15న ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పాశం రామారావు, ఇతర నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజారక్షణ భేరి బహిరంగ సభ పోస్టర్‌ను బ్రాడీపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు అకాశాన్నంటుతున్నాయని, పెద్ద ఉల్లిపాయ ధరలు భగ్గుమంటున్నాయని అన్నారు. మరోవైపు సాధారణ ప్రజలకు ఉపాధి తగ్గి ఆదాయం పెరగక జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలు, విశాఖ రైల్వేజోన్‌కు నిధులు, కడప ఉక్కు ప్రభుత్వ రంగంలో నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా ద్రోహం చేసిందని మండిపడ్డారు. ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెడుతోందని, భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మతోన్మాద బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు బిజెపికి

2లో

మాట్లాడుతున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

సహకార బ్యాంకుల్లో మైక్రో ఏటీఎంలు

జిడిసిసిబిలో ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

జెడ్‌పి బడ్జెట్ అంచనాలపై సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఉమ్మడి జిల్లా పరిషత్ సవరణ బడ్జెట్ 2023-24, అంచనా బడ్జెట్ 2024-25కు సంబంధించిన ప్రతిపాదనలపై అధికార్లతో జెడ్‌పి చైర్‌పర్సన్ హెని క్రిస్టీనా శుక్రవారం చర్చించారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వెంటనే ప్రతిపాదనలు ఇవ్వాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి ఉందని చెప్పారు. బడ్జెట్ అంచనాలను వెంటనే జిల్లా పరిషత్‌కు పంపితే వాటిని స్టాండింగ్ కమిటీ, సర్వసభ్య సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపి త్వరలో ప్రభుత్వానికి పంపాల్సి ఉందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్

ప్రజాశక్తి-గుంటూరు : ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవడానికి క్లైయిమ్స్, అబ్జెక్షన్స్ తెలపడానికి నవంబర్ 4, 5 తేదీల్లో రెండ్రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవార ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని, బిఎల్ఓలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల వద్ద జాబితా, యంటీ ఫారాలతో పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాలని తెలిపారు. సూపర్ వైజర్లు, ఈఆర్ఓలు, ఏఇఆర్ఓలు బిఎల్ఓలు పోలింగ్ బూత్‌ల వద్ద వుండి విధులు నిర్వహించేటట్లు పర్యవేక్షించాలని సూచించారు.

వైసిపి బస్సుయాత్రకు స్పందన కరవు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : సామాజిక సాధికార యాత్రకు జనంలో వీసమెత్తు స్పందన కూడా లేదని టిడిపి గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఎద్దేవ చేశారు. టిడిపి అర్బన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఏం చేశారని బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. బస్సు యాత్రకు భారీగా జనసమీకరణ చేయాలంటూ హడావుడి చేస్తున్నా ప్రజల రావడానికి సిద్ధంగా లేరన్నారు. వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులకు లక్ష్యాలిచ్చి సంక్షేమ పథకాల లబ్ధిదారులను సభలకు తీసుకు రమ్మని వత్తిడి తెస్తున్నారని అన్నారు. పథకాలు రావని వలంటీర్లతో బెదిరించి కదిలించినా జనం నాయకుల ప్రసంగాలు వినలేక వెనుదిరిగి వెళ్లిపోతున్నారని అన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే ఒక కమేడియన్ అని ఎద్దేవా చేశారు.

గుంటూరులో నేడు వైసిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరులో శనివారం జరిగే సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.దేవానంద్, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బి.రవీంద్రనాథ్ కోరారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం దేవానంద్ అధ్యక్షతన వైసిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. రవీంద్రనాథ్, దేవానంద్ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్రలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. నాయకులు జి.శర్మ, జె.శ్రీనివాస్, గులేచా, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రవీణ్‌ప్రకాష్

జిల్లాలో ముగిసిన ఎస్ఇఎఎస్ పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన స్టేట్ ఎడ్యుకేషనల్ అచ్చీవ్‌మెంట్ సర్వే (ఎస్ఇఎఎస్) శుక్రవారం ముగిసింది. జిల్లాలో 482 పాఠశాలల్లో 3వ తరగతి విద్యార్థులు 5690 మంది, 6వ తరగతి విద్యార్థులు 6889 మంది, 9వ తరగతి విద్యార్థులు 6774 మంది మొత్తం 19,347 మంది హాజరయ్యారు. తుళ్లూరు మండలంలోని మందడం జెడ్పీ హైస్కూలను పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

మురుగు నీరు పోయే దారేది?

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : కుంచనపల్లి 7, 8 వార్డుల్లో డ్రెయినేజీ కాల్వల్లోని మురుగునీరు బయటకు పోయే దారి లేక దుర్గంధం వెదజల్లుతోంది. దోమల ఉధృతి పెరుగుతోంది. రోజుల తరబడి ఇదే దుస్థితి నెలకొన్నా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

సహకార బ్యాంకుల్లో మైక్రో ఏటీఎంలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నగదు రహిత చెల్లింపులతో రైతులకు ఆర్థిక లావాదేవీలు మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సహకార బ్యాంకుల్లో మైక్రో ఏటీఎం సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోకి వచ్చే అన్ని సంఘాల్లో మైక్రో ఏటీఎం వ్యవస్థను గుంటూరు బ్రాడీపేటలోని జీడీసీసీ బ్యాంకు ఆవరణలో మంత్రి శుక్రవారం ప్రారంభించారు. తొలి దశ కింద నాబార్డ్, ఆప్కాబ్ సహకారంతో ప్రయోగాత్మకంగా 65 మైక్రో ఏటీఎం సెంటర్లను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రూ.6045 కోట్ల టర్నోవర్‌తో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకును అభినందించారు. టిడిపి హయాంలో నిర్వీర్యమైన సహకార బ్యాంకింగ్ వ్యవస్థను సిఎం జగన్ బలోపేతం చేశారని, ఈ-క్రాప్ బుకింగ్‌తో నిధుల దుర్వినియోగానికి తావు లేకుండా పారదర్శకంగా రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. అత్యుత్తమ పనితీరు ప్రదర్శించిన సహకార సంఘాల సిబ్బందిని మంత్రి సత్కరించారు. దీనికి ముందుగా రికార్డు స్థాయిలో టర్నోవర్ సాధించినందుకు భారీ కేక్ కట్ చేశారు. బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ తాను బ్యాంకు ఛైర్మన్ అయ్యే నాటికి రూ.1800 కోట్లుగా ఉన్న బ్యాంకు టర్నోవర్‌ను గత ఐదేళ్లలోనే రూ.6045 కోట్లకు విస్తరించినట్లు చెప్పారు. రైతు పిల్లల ఉన్నత విద్యకు విద్యా రుణాలు, కోల్డ్ స్టోరేజీల ద్వారా రుణాలు మంజూరు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అతి తక్కువ వడ్డీకే రుణసౌకర్యం వంటివాటిని అమలు చేస్తున్న ఏకైక బ్యాంకుగా రాష్ట్రంలోనే జీడీసీసీ గుర్తింపు పొందిందన్నారు. బ్యాంకు సీఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ సహకార సమైక్య పేరున అక్టోబర్ 30 నుంచి జనవరి 30వ తేదీ వరకు 50 వేల కొత్త ఖాతాల ఏర్పాటే లక్ష్యంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ ఎం.ఝాన్సీరాణి, జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర సహకార, మార్కెటింగ్ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆప్కాబ్ ఎమ్‌డీ శ్రీనాథ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు రామయ్య, హరిబాబు, ఏడుకొండలు, గోవింద నాయక్, శివ నవీన్ పాల్గొన్నారు.

జిడిసిసిబిలో ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

8న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పొన్నూరు : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడపలో ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో ఈనెల 8న విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ కోరారు. పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం బంద్ పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. కిరణ్ మాట్లాడుతూ 32 మంది బలిదానం, వేలాది మంది త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రంలోని బిజెపి ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తుందన్నారు. విభజన హామీలలో భాగంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పించే ఉక్కు ఫ్యాక్టరీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ చేపడుతున్న బంద్‌లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. సమీర్, పొన్నూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జమీర్, జావిద్ ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, బాష, సమీర్, అబ్దుల్, షాహిల్, నాని, హర్ష, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

15న ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కొమ్ముకాసే విధానాలనే అవలంబిస్తున్నాయని, ఆ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్రం విధానాలనే తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ పుంపు సెట్లుకు మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై నిర్బంధకాండను ప్రయోగిస్తుందన్నారు. ఈ విధానాలకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బస్సు యాత్రలకు ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఇ.అప్పారావు, కె.నళినీకాంత్, నాయకులు కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇళ్లను ప్రారంభిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, ఎమ్మెల్యే కిలారు వెంకటరోశయ్య

తోట్లపాలెంలో జగనన్న కాలనీలో పలువురి ఇళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని తోట్లపాలెం జగనన్న కాలనీల్లో నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య, జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా శుక్రవారం ప్రారంభించారు. ఈ లే అవుట్‌లో 58 ప్లాట్లు ఉండగా ఎస్టీలకు సంబంధించిన 29 మంది ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వం అందించే సాయంతోపాటు వీఆర్వో ప్రైవేట్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా వీటిని నిర్మించింది. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ టి.వేణుగోపాలరావు, ఎంపిపి కె.సాహితీ కిరణ్, ఎంపిడిఒ బి.బాబురావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

21 నుంచి కులగణన

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం అన్ని వివరాలు సచివాలయాల సిబ్బంది ద్వారా నమోదు చేసే అవకాశంఉందని జిల్లా అధికారి ఒకరు తెలిపారు. కొత్త జిల్లాల వారీగా జనాభా వివరాలు సేకరించనున్నట్లు తెలిసింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలల్లోని వివిధ మండలాల వారీగా వివరాల సేకరణకు అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. వివరాల నమోదుకు గతంలో ఉపాధ్యాయులను ఉపయోగించే వారని ఈసారి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా నమోదుకు అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు.

స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేనతం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో శ్యామల అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 27, 28 తేదీల్లో జరిగే కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆశాలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు నైపుణ్యం లేని పనులు అప్పగించి పని భారం పెంచుతున్నారన్నారు. పని భారం తగ్గించాలని కోరారు. తాడేపల్లిలో ఆశ వర్కర్ కృపమ్మ మృతి సందర్భంగా సిఐటియు చేసిన పోరాటం వల్ల రూ.పది లక్షలు నష్టపరిహారంతో పాటు ఇతర సౌకర్యాలు ప్రభుత్వం నుంచి సాధించుకోగలిగామని చెప్పారు. పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారికి జ్ఞాపికలను అందజేశారు. సమావేశంలో సిఐటియు నాయకలు బి.వెంకటేశ్వర్లు, కె.బాబూరావు, కె.లక్ష్మి, రేణుక, ఎన్.దుర్గారావు, కె.కరుణ పాల్గొన్నారు. ముందుగా కృపమ్మ మృతికి సంతాపం తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న నేతాజి

మతతత్వ బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు : సిపిఎం

మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు హెచ్చరించారు. శుక్రవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం రూరల్ కమిటీ సమావేశం యశోధ అధ్యక్షతన జరిగింది. శివశంకరరావు మాట్లాడుతూ మతం పేరుతో మైనార్టీలు, దళితులపై దాడులు చేస్తున్న బిజెపిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేస్తూ చివరకు పత్రికా యాజమాన్యంపై కూడా దాడులు చేసి దుర్మార్గంగా జైల్లో పెట్టిన బిజెపి ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండటానికి వీల్లేదన్నారు. దేశభక్తులు అందరూ బిజెపి వ్యతిరేక పోరాటం కలిసి రావాలని కోరారు. కమ్యూనిస్టులకు సీట్లు, ఓట్లు ముఖ్యం కాదని దేశ ప్రజల అభివృద్ధి, సఖ్యత అవసరమని చెప్పారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ సరైన పాత్ర పోషించడం లేదని, తెలంగాణలో ఆ పార్టీ అనుసరించే వైఖరే అందుకు నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో ప్రచారం

బిజెపి అవలంబిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల దేశంలో నడుస్తున్న చీకటి రాజ్యం మనకొద్దని సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు అన్నారు. శుక్రవారం రాత్రి సుందరయ్యనగర్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15వ తేదీ విజయవాడలో జరిగే ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బాష, ప్రభాకరరావు, ఉష, గిరిజ, కొండబాబు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న కొట్టె కరుణాకరరావు

ఆగిన నిర్మాణాలు .. ఆగని చోరీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో దొంగతనాలు ఆగడం లేదు. రోడ్లు,భవనాల నిర్మాణంలో వినియోగించే ఇసుక, మట్టి, గ్రావెల్ నిల్వలను రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా వాహనాలలో తరలించడం నిత్యకృత్యమైంది. గురువారం రాత్రి మంచినీటి సరఫరా కోసం ఉద్దేశించిన పైపులను సైతం దొంగిలించారు. రాయపూడి - దొండపాడు మధ్య రోడ్డు పక్కన ఉంచిన భారీ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు మిషన్లతో కోసి ఎత్తుకెళ్లారు.టిడిపి ప్రభుత్వం హయాంలో రహదారులు, భవనాలు, తాగునీటి పథకం లాంటి నిర్మాణాల కోసం నిర్మాణ సంస్థలు ఇసుక, గ్రావెల్,మట్టితో పాటు పైపులను సిద్ధం చేసుకున్నాయి. ప్రభుత్వం మారి వైసిపి అధికారంలోకి వచ్చాక నిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. దీంతో నిర్మాణ సంస్థలు నిర్మాణ సామాగ్రిని వదిలేసి వెళ్లిపోయాయి. దీనిని అవకాశంగా తీసుకున్న కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా వాహనాలలో ఇసుక,మట్టి,గ్రావెల్ ను తరలిస్తున్నారు. ఈ విషయమై నిర్మాణ సంస్థల ప్రతినిధుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు, ప్రభుత్వ ఉదాశీనత వల్లే రాజధానిలో నిర్మాణ సామాగ్రిని దొంగిలిస్తున్నారని రైతులు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. పోలీసులు దొంగతనాలు అరికట్టడంలో విఫలం కావడంవల్లే దొంగతనాలు ఆగడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా దొంగతనాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అమరావతిలో తాగునీటి పైపున్ మిషన్‌తో కోసేసి ఎత్తుకెళ్లిన చిత్రం

గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని అడ్డరోడ్డు ఆంజనేయస్వామి గుడి వెనుక గల విగ్రహం దగ్గర గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. గుర్తుతెలియని మృతదేహం ఉన్న సమా చారాన్ని వీఆర్వో యువరాజ్ పోలీసులకు శుక్రవారం తెలియజేశారు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మృతుని వయసు 38 సంవత్సరాలు అని, అతనికి దగ్గరలో ద్విచక్ర వాహనం, పక్కన బ్యాగ్ ఉంది. బ్యాగును పరి శీలించగా ద్విచక్ర వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రంలో నల్గొండ జిల్లా భీమవరం గ్రామం, రూపాని రాజు అని రాసి ఉందన్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

జిజిహెచ్ ఎడి సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి ప్రమోషన్ కల్పించకపోవడంతో కోర్టుకు వెళ్లాడు. దీంతో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సకాలంలో స్పందించనందుకు, కోర్టు వ్యవహారాల్లో ఉన్నతాధికారులను ఇబ్బంది పెట్టినందుకు ఏడి ని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నాగేశ్వరరావు స్థానంలో తాత్కా లికంగా మెడికల్ కళాశాల ఏ డి ని నియమిం చాలని పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు.

సీజ్ చేసిన వాహనాలకు వేలం

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు పోలీస్ స్టేషన్ లో నాటు సారా కేసులో సీజ్ చేసిన వాహనాలను శుక్రవారం వేలం పాట నిర్వహించినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు. రెండు ఆటోలు, ఆరు ద్విచక్ర వాహనాలకు వేలంపాట ద్వారా రూ. 2,20,470 నగదు వచ్చినట్లు తెలిపారు. వేలం పాటను సత్తెనపల్లి డిఎస్పి బి.ఆదినారాయణ పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 21,016
మిర్చి ఎగుమతి	: 23,318
మిర్చి నిల్వ	: 8,663

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 23,000
నెం.5	12,000 - 18,800
273	19,000 - 19,000
341	12,000 - 21,500
సూపర్ 10	13,500 - 22,500
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,500
బడిగి	10,000 - 25,500
దేవనూరు డీలక్స్	11,000 - 20,500
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	11,000 - 24,000
273	20,500 - 20,500
341	17,000 - 22,000
తేజ	13,500 - 24,400
బడిగి	15,500 - 25,000
దేవనూరు డీలక్స్	20,000 - 21,000
తాలుకాయలు	8,000 -13,000

ప్రకటన

శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారు తెలియజేయునది ఏమనగా దిగువ పొందు పరిచిన పేషెంట్ రికార్డులు తొలగించ బడుతున్నవి.

2010-2013:201021545 to 201328312
2011-2017 : 1151203 to 380857/17.

దస్తావేజులు పోయినవి

షేక్ బుజ్జి భర్త : షేక్ గాలిబ్, మోతడక గ్రామం, తాడికొండ మండలం. అమరావతి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 533/2014ల దస్తావేజులను మా గ్రామం మోతడక నుండి జిరాక్స్ నిమిత్తం సెంటర్‌కు బైక్‌పై వెళుతుండగా జారి క్రింద పడిపోయినవి. ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
షేక్ బుజ్జి, భర్త : గాలిబ్,
డోర్‌నెం. 7-59, మోతడక గ్రామం,
తాడికొండ మండలం. గుంటూరుజిల్లా.
సెల్ : 7569634538

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.36/2018

బత్తుల తిరుపతమ్మ వగైరాలు ....వాదులు
వర్సెస్
మోడి వెంకట సుబ్బయ్య వగైరాలు ...ప్రతివాదులు

టు
డి6
పరావస్తు ఆంజనేయులు, తండ్రి శేషయ్య
ఆర్/ఓ ఓబయ్య కాలని, వినుకొండ
వినుకొండ గ్రామం మరియు మండలం
పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలో వాది దావా పరిహారం కోరి మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలుపుటకు వాయిదా తే: 09-11-2023 ఉన్నది. మీరు తే: 09-11-2023 ఉదయం గం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా వకిల్ ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుమపరుచుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. అని తెలియపరచడమైనది.

వాయిద తేది 09-11-2023
// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వేరేసి రమణారెడ్డి
వాది తరుపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441275441

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 1026/2022 ఓ.యస్.నెం. 347/2015

బిట్వీన్ :
చెమిటికంటి సురేష్‌బాబు .... పిటీషనర్
వర్సెస్
1. పొట్టి వెంకట సాగర హనుమంతరావు
2. పొట్టి శశిభూషణ్ మరియు వగైరాలు
..... రెస్పాండెంట్స్

టు,
R-5: బైలవరపు అన్నపూర్ణ @ అన్నపూర్ణమ్మ
భర్త : రామమోహనరావు, కేరాఫ్ పొట్టి సోమనాథ్ @ సోము, ఆర్/ఓ. బరంపేట, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు గల ఐ.ఎ.లో ఆర్డర్ 22 రూరల్ 4 నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 08-12-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదాతేది: 08-12-2023

పక్కాల సూరిబాబు,
పగడాల కామేశ్వరి,
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
సత్తెనపల్లి.
సెల్ : 9949533599

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 1023/2022 ఓ.యస్.నెం. 349/2015

బిట్వీన్ :
చెమిటికంటి వెంకట మోహనరావు .... పిటీషనర్
వర్సెస్
1. పొట్టి వెంకట సాగర హనుమంతరావు
2. పొట్టి శశిభూషణ్ మరియు వగైరాలు
..... రెస్పాండెంట్స్

టు,
R-5: బైలవరపు అన్నపూర్ణ @ అన్నపూర్ణమ్మ
భర్త : రామమోహనరావు, కేరాఫ్ పొట్టి సోమనాథ్ @ సోము, ఆర్/ఓ. బరంపేట, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు గల ఐ.ఎ.లో ఆర్డర్ 22 రూరల్ 4 నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 08-12-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదాతేది: 08-12-2023

పక్కాల సూరిబాబు,
పగడాల కామేశ్వరి,
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
సత్తెనపల్లి.
సెల్ : 9949533599

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Tender Notice No. : GZL/GGMP/2023-24/JA, Dt.03-11-2023

1.GGMP,DMF, MPLADS Grants & General Funds No. of Works/Value	18 No / Rs. 117.05 lakhs
2.Bid Document Download Starting Date & Time	03-11-2023 at 01.30 P.M
3.Bid Document Download End Date & Time	17-11-2023 at 03:00 P.M
4.Bid Submission Closing Date & Time	17-11-2023 at 04:00 P.M
5.Commercial Bid Opening Date & Time	17-11-2023 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com
Sd/-A.M.Srinivasa Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

SIDDHARTHA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Affiliated to Acharya Nagarjuna University, Approved by PCI)
Jonnalagadda, Narasaraopet-522 601 Palnadu Dist.,
Ph : 8977023025,8977023026,8977023027

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS
For 1 st year M.Pharm, 2023-24

Applications are invited from eligible candidates for the academic year 2023-24 under Spot admissions into the 1 ST year M.Pharm course.

Sl.No	Courses Offered	No of vacant seats under spot admissions
1	M.Pharmacy (Pharmaceutics)	12
2	M.Pharmacy (Pharmaceutical Analysis)	12
3	M.Pharmacy (Pharmacology)	13
4	M.Pharmacy (Pharmaceutical QualityAssurance)	05
5	M.Pharmacy (Pharmaceutical Regulatory Affairs)	05

Application forms can be downloaded from college website or directly collect from the college office. Filled in applications along with copies of relevant certificates 5 passport size photos should be submitted in college office in person between 10 a.m to 4 p.m. on any working day on or before 07/11/2023.Selection of candidates will be made as per the guidelines of Convener, PGECET.
Spot Admissions will be conducted on 08/11/2023.

CHENNUPATI SATYANARAYANA
Secretary and Correspondent

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date :03-11-2023**

E-Procurement Notice

I. 1. Number of Works : 6 (Recall) **2. Estimate Contract Value : 24,07,660/-**
3. Name of Work :- Construction of drain and Providing interconnections and suply of man mazdoor for water supply Chilakaluripet Municipality under General funds.
4. Bid Document Download Start Date : 04-11-2023 11.00 AM
5. Bid Document Download End Date : 13-11-2023 4.00 PM
6. Bid Submission Closing Date : 13-11-2023 4.30 PM

II. 1. Number of Works : 43 (New) **2. Estimate Contract Value : 1,10,77,907/-**
3. Name of Work :- Construction of Roads, Culverts, drains, Pipe line and well repairs at various places inChilakaluripet Municipality under GGMP and General Fund.
4. Bid Document Download Start Date : 04-11-2023 11.00 AM
5. Bid Document Download End Date : 13-11-2023 4.00 PM
6. Bid Submission Closing Date : 13-11-2023 4.30 PM

7. Name and address of the office : **Commissioner**
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

ప్రజావ్యతిరేక, నిర్బంధ విధానాలపై పోరాడండి

- భారాలు మోపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు
- 15న విజయవాడ ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయండి : సిపిఎం నాయకుల పిలుపు
- జిల్లా వ్యాప్తంగా ప్రచారం వాల్‌పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

చిలకలూరిపేట మండలంలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ

ప్రజాశక్తి - వినుకొండ

నవంబర్ 15 జరిగే చలో విజయవాడ ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం శావల్యపురం మండల కార్యదర్శి కెవిఆర్ మోహన్ చంద్ అధ్యక్షతన వినుకొండ రూరల్, నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు

కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ

మండలాల పార్టీ సభ్యులు, అగ్జాలరి సభ్యుల సమావేశం జరిగింది. గోపాల రావు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని ఓడించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక, నిర్బంధ విధానాలపై పోరాడాలని, సిపిఎంను బలపరచాలని వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత వర్ధిల్లాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.హను మంతరెడ్డి మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం నవంబర్ 15వ తేదీ ఉదయం 10 గంటలకు బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి ఎంబి స్టేడియం సింగ్ నగర్ వరకు జరిగే మహాప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, షేక్ నాసర్ బి, వై. సత్య నారాయణ, ఎన్.రాగిశేషమ్మ, అంజయ్య, బి.వెంకటరెడ్డి, కె. అయ్యపరెడ్డి ,శేషమ్మ భువనగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

చలో విజయవాడ ప్రజా రక్షణభేరిని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిపిఎం కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. వినుకొండ రూరల్ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నూజెండ్ల మండల కార్యదర్శి పి.ఆశీర్వాదం, శావల్యాపురం మండల కార్యదర్శి కె.వి.ఆర్ మోహన్‌చంద్, ఈపూరు మండల కార్యదర్శి ఎం.దేవ సహాయం, బొల్లాపల్లి మండల నాయకులు ఎం.వెంకయ్య, నియోజకవర్గ సీనియర్ నాయకులు బి.కోటయ్య, కె. శివరామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 15న జరగబోయే ప్రజారక్షణ భేరీ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, కళాకారులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విజయవాడలో జరగనున్న సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తాతపూడి, మురికి పూడి,బొప్పుడి,గోపాలం వారి పాలెం,రాజాపేట, మద్దిరాల, యడవల్లి కట్టుబడివారిపాలెం, కమ్మవారి పాలెం, గోవిందపురం ,కావూరు, లింగంగుంట్ల పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ ప్రభు త్వాని కి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.

ప్రజా రక్షణ భేరి యాత్ర 8వ తేదీన చిలకలూరిపేటకు చేరుకుం టుందని చెప్పారు. స్థానిక కళామందిర్ సెంటర్ వద్ద ఉదయం ఎనిమిది గంటలకు బహిరంగ సభ జరుగుతుందని, కా ర్మికులు, కర్షకులు, అభిమానులు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చే యాలని ఆయన పిలుపు నిచ్చారు. బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఎం

వినుకొండలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎస్.పుణ్యవతి, పల్నాడు జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుం టూరు విజయకుమార్, సిపిఎం పట్టణ కా ర్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, సాతు లూరి బాబు, ఎం.విల్సన్,బొల్లు శంకర రావు,

క్రోసూరు మండలంలో నిర్వహిస్తున్న ప్రచారం

శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ధరల పెరుగుదల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్లనే అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి . రవిబాబు అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ఉయ్యందన, గుడిపాడు, గరిక పాడు, గాదెవారిపాలెంలలో జరిగింది. రవి

అమరావతిలో..

బాబు మాట్లాడుతూ విద్యుత్, బస్సు ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందని , వీటితో పాటు పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రజలపై ఈ భారాలు తగ్గాలంటే మోడీ ప్రభుత్వానికి, మోడీ విధానాలకు మద్దతుగా నిలుస్తున్న పార్టీలను ఓడించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, మండల నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, చిల్కా యేసయ్య, షేక్‌ముస్తఫా, నాగరాజు, శేషగిరి పాల్గొన్నారు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్న విభజన హామీలు అమలు కాలేదని అమరావతి మండల సిపిఎం కార్యదర్శి సూరిబాబు విమర్శించారు. దేశాన్ని ఆదాని,అంబానీలకు దోచిపెడుతున్నారని, బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. కార్పొరేట్లకు సేవలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరిస్తోందని, కృష్ణపట్నం, గంగవరం పోర్టులను రాష్ట్ర ప్రజల సంపదను అంబానీలకు పంచిపెడుతోందని అన్నారు. రాజధాని నిర్మాణం పూర్తి చేయాలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ బేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి అన్నారు.ఈ మేరకు స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ప్రజారక్షణ భేరి కరపత్రాలను ఆవిష్కరించారు. శివకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రారంభమైన బస్సు యాత్ర ఈనెల 7న పల్నాడు జిల్లాకు చేరుకుంటుందని చెప్పారు. నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద, సత్తెనపల్లిలో బహిరంగ సభలు జరుగుతాయన్నారు. ఆయా సభలలో కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ కార్మిక ,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలుపరచడం వలన కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతోందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ మహబూబ్ హుస్సేన్, సయ్యద్ రబ్బాని, వలి, షేక్ ఫాతిమా, షేక్ సుభాని పాల్గొన్నారు.

ధనలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలంలోని ఖమ్మం పాడు సిపిఎం మాజీ కార్యదర్శి యేండ్లూరి వెంకటేశ్వర్లు భార్య ధనలక్ష్మి (63) శుక్ర వారం మృతి చెందారు. పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని కొండయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా నూజెండ్ల, వినుకొండ పట్టణ పార్టీ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ధనలక్ష్మి మహిళ సంఘంలో పని చేశారని అన్నారు. కార్యక్రమంలో వినుకొండ, నూజెండ్ల మండల కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, కె.శివరామకృష్ణ, బి.కోటయ్య, యలమంద తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపులు

ప్రజాశక్తి - యడ్లపాడు

రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 4, 5 తేదీలలో స్పెషల్ క్యాంపు లు నిర్వహించనున్నారు. ఈ మేరకు తహశీల్దార్,ఎఇఆర్ఒ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందరూ బూత్ లెవెల్ అధి కారులు కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, ఓటర్లు నమోదు, సవరణల కోసం సంబంధిత బిఎల్‌ఒలను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మండల ప్రజలకు, రాజకీయపార్టీల ఏజెంట్లకు, మీడియాకు తెలియజేస్తున్నామన్నారు..

డాక్టర్ మధులతను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ , డైరెక్టర్ తదితరులు

సిద్ధార్థ ఫార్మసీ అధ్యాపకురాలు మధులతకు డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ కళాశాల అధ్యాపకురాలు ఎవిఎస్ మధులతకు ప్రఖ్యాత తమిళనాడు వెల్స్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేయడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్స్ సైన్సెస్ కళాశాల చైర్మన్ సిహెచ్ పవన్ అన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ పరిధిలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. మధులతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.రమేష్ మాట్లాడుతూ తమ కళాశాల ఫార్మాసుటికల్స్ అధ్యాపకు రాలు మధులత, డాక్టర్ రోనాల్డ్ డార్విన్ పర్యవేక్షణలో 'మూలికల నుండి మాగ్నటిక్ నానో పార్టికల్స్ తయారు చేసే విధానం, పార్టికల్స్ ను(కణాలు) క్యాన్సర్ వ్యాధిపై ఎలా పని చేస్తోంది' అనే అంశంపై పరిశోధన విజయవంతంగా చేసినందుకుగాను డాక్టరేట్ పొందినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ కె.ప్రసాదరావు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ అజయ్ బాబు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి కోసం ప్రజారక్షణ భేరి

ప్రచారంలో సిపిఎం నాయకులు - 15న విజయవాడలో సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో సిపిఎం నిర్వహించే చేపట్టిన ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజారక్షణ భేరి ప్రచారాన్ని నల్లచెరువు, ఎల్ఆర్ కాలనీ, బావోజీ నగర్, డిఎస్ నగర్, పట్నం బజార్, సుద్దపల్లి డొంక, బాలాజీ నగర్, పాతగుంటూరు ఏరియాలలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ అదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేసే చట్టాన్ని రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం మోపారని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్.అరుణ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయటంలో మోసం చేసిన బిజెపి పట్ల రాష్ట్రంలో అధికార పక్షం, ప్రధాన ప్రతిపక్షాలు అనుకూల వైఖరి రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందన్నారు. ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్యవక్తగా పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు బి.ముత్యాలరావు, షేక్.బాషా, ఎం.ఎ.చిష్టీ, ఆది నికల్సన్, షేక్ ఖాసింవలి, టి.శ్రీనివాసరావు, ఎస్.కార్తీక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

విజయవాడలో 15న నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు ప్రజల పెద్దఎత్తున తరలిరావాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని 4వ వార్డులో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు ఎం.బాలాజీ, ఆర్.వేణు, ఇ.సాంబయ్య, కె.కాటయ్య, ఎం.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక చెంచుపేటలోని బేవరేజెస్ డిపో కార్మికులతో సమావేశం నిర్వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్ మాట్లాడారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల 9న తెనాలి అన్నాబత్తుని పుర వేదికకు చేరుకుంటుందని, బస్సు యాత్రకు ఘన స్వాగతం పలుకుదామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని ముఠా కార్మికుల సమావేశంలో సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌వలి మాట్లాడారు. కార్మికులు సంఘటితంగా ఉండి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ భేరికి కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

తెనాలిలో ముఠా కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న షేక్ హుస్సేన్ వలి

పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఇఒ-2 జయంతిబాబు

విద్యార్థుల సామర్థ్య పరిశీలనకు 'సీస్' పరీక్ష

ప్రజాశక్తి-తెనాలి రూరల్ : విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పరిశీలినలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే 'సీస్' ఎగ్జామ్‌ను శుక్రవారం నిర్వహించినట్లు ఎంఇఒ-2 వి.జయంతి బాబు తెలిపారు. గణితం శాస్త్రంలోప్రతిభ గుర్తించేందుకు ఈ పరీక్ష దోహదపడుతుందన్నారు. అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం ద్వారా పాఠ్యాంశాల్లో మార్పుల రూపకల్పనపై సమగ్ర నిర్ణయాలు తీసుకునేందుకు ఈ పరీక్ష నిర్వహించామన్నారు. తెనాలి పరిధిలో 44 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను గుర్తించి 3, 6, 9 తరగతులవారికి పరీక్ష నిర్వహించినట్లు వివరించారు. మూడో తరగతి 40, ఆరవ తరగతి 50, 9వ తరగతి విద్యార్థులకు 60 ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాలతో పరీక్ష పెట్టామన్నారు. ఒఎంఆర్ పత్రాలను సీల్ చేసి జిల్లా కార్యాలయానికి పంపామన్నారు.

చలపతిలో 'అనాకాన్-2023' జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజీలో ఫార్మాస్యూటికల్ అనాలసిస్ విభాగం వారు 'పీక్ హైట్స్ ఇన్ అనలైటికల్ టెక్నిక్స్' అంశంపై రెండ్రోజుల పాటు నిర్వహించే 'అనాకాన్-2023' జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఫార్మా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇసి సభ్యులు ప్రొఫెసర్ ఎంపి.రమణ, బెంగుళూరు హిల్‌సైడ్ కాలేజి ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహర్ష, మైసూర్ డిఆర్‌డిలో టెక్నికల్ అసోసియేట్ డాక్టర్ గుణరవిచంద్రన్ హాజరయ్యారు. కార్యక్రమానికి చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ ఎంపి.రమణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఫార్మసీ విద్య నిత్య నూతనమైనదని, ఎప్పటికప్పుడు మారుతున్న జీవనశైలి, కొత్త వ్యాధుల నిర్మూలనకు అబివృద్ధి చెందుతున్న సాంకేతికతను అనుసరించి, కొత్త ఔషధాలు కనిపెట్టటంలో ఫార్మసీ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు. డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ ఒక ఔషధ ముడి సరుకు తయారీ నుండి ఆ ఔషధం వాడకం తర్వాత సంభవించే మంచిగానీ, దుష్ప్రభావాలపై పరిశోధన చేయాలంటే వివిధ రకాల అనలిటికల్ పరికరాలు అవసరమన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునే సమయంలోనే వివిధ పరికరాలపై శిక్షణ పొందాలని సూచించారు. డాక్టర్ రవిచంద్రన్ మాట్లాడుతూ ఏదైనా పరికరాన్ని దానికి సంబంధించిన ఎస్ఒపిల ఆధారంగా వినియోగించాలని చెప్పారు. విశ్లేషణా సామర్థ్యంతోపాటు ఫలితాలను క్రోడీకరించే ప్రతిభ విద్యార్థులకు ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ సదస్సును చలపతి డ్రగ్ టెస్టింగ్ లేబొరేటరీ, బయోఫోర్, లాబ్ ఇండియా, అస్పైర్ సైంటిఫిక్, యూనివర్సల్ ఇన్‌స్ట్రుమెంట్స్, క్షేత్ర అనలిటికల్స్, ఫార్మా మెడ్‌ప్రెస్, ఐకాన్ బయోసిస్టమ్ వంటి ప్రముఖ పరిశ్రమల సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ సంస్థల నుండి శాస్త్రీయ, అధునాతన పరికరాల ప్రదర్శన, విశ్లేషణాత్మక పద్ధతులపై శిక్షణ, లెక్చర్స్ నిర్వహించారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కాలేజి చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సదస్సుకు హాజరైన అతిథులు

సమస్యను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తాం

తెనాలిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాంలో 79 అర్జీలు స్వీకరించిన కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు రూపొందించిన కార్యక్రమమే 'జగనన్నకు చెబుదాం' అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి అన్నారు. స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ 79 అర్జీలు స్వీకరించారు. వీటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖలకు పంపారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలన్నింటినీ పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. పంచాయతీలకు సంబంధించిన సమస్యలు అధికంగా వస్తున్నాయని, ఆయా సమస్యలపై జెడ్పీ సిఈవో, ఎంపిడివోలు, డిఎల్‌డీవోలు సమిష్టిగా పరిష్కరించాలని, సాంకేతిక సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని సూచించామని అన్నారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు రైతు భరోసా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఎరువులు, విత్తనాల వంటి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు కూడా సాగునీటి విడుదలలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించాలని, గృహనిర్మాణ శాఖ అదికారులు జగనన్న లేఔట్‌లు పరిశీలించాలని, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలపై టోల్‌ఫ్రీ నంబర్ 1902కు కూడా ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమం ప్రారంభంలో వచ్చిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈవో జె.మోహనరావుతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి, సబ్ కలెక్టర్

చేనేత షెడ్‌లలో ప్రచారం చేస్తున్న నాయకులు

మజూరీ పెంపు కోసం నేడు ప్రదర్శన

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత మజూరిని పెంచాలని కోరుతూ శనివారం స్థానిక పాత మంగళగిరి కళ్యాణ మండప వద్ద నుంచి మాస్టార్ వీవర్స్ అసోసియేషన్ వరకు జరిగే చేనేత కార్మికుల ప్రదర్శనను జయప్రదం చేయాల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళగిరి చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భార్గవ్‌పేట, ఆంజనేయ కాలనీ, సాయి నగర్, బాలాజీ నగర్, నాగారం బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లోని మగ్గాల షెడ్ల లోని చేనేత కార్మికులను శుక్రవారం కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ, తెలుగు నాడు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జి.ధనుంజయరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి జె.వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పి.నాగేశ్వరరావు, చేనేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కె.కోటేశ్వరరావు, ఏరియా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటకృష్ణ, కార్యదర్శి బి.మోహన్రావు, పట్టణ కార్యదర్శి డి.ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.రామారావు పాల్గొన్నారు.

6న అండర్-16 క్రికెట్లు జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

నల్లపాడులోని కేంద్రీయ విద్యాలయం వద్ద ఉన్న బాసర కాన్సెప్ట్ స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 6న ఉదయం 9 గంటలకు అండర్-16 క్రికెట్ జిల్లా జట్ల కోసం ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఫొటో, ఆధార్‌తోపాటు హాజరు కావాలని, ఇతర సమాచారం కోసం 9030588488, 9154497458 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

ప్రజాశక్తి - తెనాలి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు, ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు నేతత్వంలోని బృందం వ్యాపార కూడళ్లలో శుక్రవారం తనిఖీలు నిర్వహించింది. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులు, కప్పులు వగైరాలను స్వాధీనం చేసుకున్నారు. పలువురు వ్యాపారులకు అపరాధ రుసుం విధించారు. రామచంద్రరావు మాట్లాడుతూ కూరగాయలకు, మార్కెట్‌కు వచ్చేటప్పుడు గుడ్డ సంచులను, మటన్, చికెన్ కొరకు వచ్చేటప్పుడు స్టీల్ బాక్స్‌లను తెచ్చుకోవటం అలవాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రతకు ప్రత్యేక ప్రణాళిక

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తన కార్యాలయం నుండి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్, చెక్ పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర అంశాలపై రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు, ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డి, డిఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సామాగ్రి, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సివిజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రతా ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు స్టేట్ ఫోర్స్ నియామక ప్రణాళిక, స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సెక్యూరిటీ ప్లాన్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శాంతి భద్రతల పర్యవేక్షణ అంశాలను వివరించారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, డిఆర్ఓ

రేషన్ షాపులు,గోడౌన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా/ఈపూరు/కారంపూడి/దుర్గి

పల్నాడు జిల్లాలో ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప రెడ్డి రెండో రోజైన శుక్రవారం పర్యటించారు. పర్యటనలో ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామం లోని రేషన్ షాపులను తనిఖీ చేశారు. దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రం ఈపూరు కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఆహారం వండుతున్న తీరు పరిశీలించి పరిశుభ్రంగా ఆహార పదార్థాలు తయారుచేసి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లో రికార్డులను పరిశీలించారు. కారంపూడి ఏపీ మోడల్ స్కూల్, కారంపూడి మండలం, మిరియాలలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. దుర్గి మండలం అడిగొప్పల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల వంటలను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులను ఆహార వివరాలను, వంట చేస్తున్న ఆయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన పర్యటనలో రేషన్ షాపులు, గోడౌన్లు, స్కూల్లో ఆహార పంపిణీ, అంగన్వాడి కేంద్రాలు, వసతి గృహాలు, ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో వడ్డిస్తున్న ఆహారం ప్రతి ఒక్కటి పరిశీలించినట్లు విజయ ప్రతాపరెడ్డి చెప్పారు ఫుడ్ కమిషన్ చైర్మన్ తో పాటు డీఎస్ఓ పద్మశ్రీ, సివిల్ సప్లై డిఎం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్త గ్రూపు పరీక్షలు చేస్తున్న ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు

బ్లడ్ గ్రూపింగ్, రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక కేసానిపల్లిలోని ఎంఎఎం ఫార్మసీ, కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ల ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ డిటెక్షన్, రక్తదాన కార్యక్రమంపై అవగాహన కల్పించామని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావు, డాక్టర్ ఎస్ రామారావు తెలిపారు.

రేపు అన్నవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-రొంపిచర్ల

ఈ నెల 5న అన్నవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నట్లు వైసిపి మండల నాయ కులు పచ్చవ రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తారని పేర్కొన్నారు.

మాదలలో పంటల పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో పత్తి, మిరప,వరి,శనగ పంటలను జిల్లా వ్యవసాయశాఖాధికారి ఐ.మురళి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బెట్ట పరిస్థితులు అధిగమించి పంటలో మొక్కల ఎదుగుదల కు యూరియా 10 నుంచి 20 గ్రాములు,పొటాషియం నైట్రేట్ 2.5 నుంచి 5గ్రాములను లీటర్ నీటికి కలిపి వారం రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు

భూముల కోల్పోతున్న రైతులతో జెసి సమావేశం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి 167 ఏజీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న మాదల, ఇరుకుపాలెం గ్రామాలకు చెందిన రైతులకు మండల తహశీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో అవార్డు ఎంక్వయిరీ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రైతుల నుంచి భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను, ఇతరత్రా ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ స్టాంప్ డ్యూటీకి రెండున్నర రెట్లు పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రైతుల నుండి అవార్డ్ ఎంక్వైరీ అర్జీలు తీసుకున్నారు. అదేవిధంగా రైతుల నుండి వచ్చిన వినతులను, అభ్యంతరాలను కూడా స్వీకరించి న్యాయం చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో రాజకుమారి, తహశీల్దార్ భవానీశంకర్,డిటి లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

ఈనెల 7వ తేదీన పట్టణంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు నిర్వహించనున్న తొలి సమావేశం కావడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా సభ నిర్వహించే విధంగా కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రతో ఎన్నికల శంఖారావం పూరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పట్టణంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరో 104రోజుల్లో నిర్మించి తీరతామని ప్రకటించారు. అలాగే కూరగాయల మార్కెట్, నరగాయకుంట అభివృద్ధి, సురేష్‌మహల్ రోడ్డు వెడల్పు చేయడం వంటివి కొన్ని కోర్టుల్లో ఉన్నాయని, త్వరలో ఆ సమస్యలు పరిష్కరించుకుని వాటిని కూడా పూర్తిచేస్తామన్నారు. ఒక్క అభివృద్ధి పని కూడా చేయని జీవీ ఆంజనేయులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకు వెళ్తారని ప్రశ్నించారు.

నష్టపరిహారం పెంచి రైతులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్, సత్తెనపల్లి ఆర్డీవో, ముప్పాళ్ళ తహశీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులకు అవార్డు ప్రకటన చేశారు. రోడ్డుకు లోపల ఉన్న పొలాలకు 7,22,000 అని రోడ్డుకు ఆనుకుని ఉన్న పొలాలకు 8,50,000 వేల అని నిర్ణయించినట్టు చెప్పారు. రైతులు ఈ అవార్డు తమకు అంగీకారం కాదని, న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని, నష్టపరిహారం కోసం ప్రతిపాదించిన భూమి రేట్లు చాలా తక్కువగా ఉన్నాయని, దీనివల్ల తాము పూర్తిగా నష్టపోతామని, రైతులతో సంప్రదించి వాస్తవమైన రేటు నిర్ణయం చేయాలని రైతుల కోరారు. సమావేశంలో రైతు సంఘం ప్రతినిధులు గుంటుపల్లి బాలకృష్ణ పెండ్యాల మహేష్, గోరంట్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రతిపాదించిన నష్టపరిహారం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని, మార్కెట్ రేటు నిర్ణయం చేసేటప్పుడు మార్కెట్ రేటు రెట్టింపు చేసి దానికి 100 శాతం కారుణ్య పరిహారం కలిపి నష్టపరిహారం చెల్లించాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతు జీవన పరిస్థితి భూసేకరణకు ముందు కంటే భూసేకరణ తర్వాత మెరుగ్గా ఉండేలా నష్టపరిహారం నిర్ణయించాలన్నారు. నష్టపరిహారం మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు ఉండలా నిర్ణయించాలని కోరారు రైతులతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ముందస్తు నోటీసులు ఇవ్వకుండా వారి భూముల్లో రాళ్లు పాతడం చాలా దుర్మార్గమని అన్నారు. రైతులకు అండగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాడుతుందని రైతుల సందేహాలు నివృత్తి చేసుకునేందుకు సత్తెనపల్లి పట్టణంలోని పుతుంభాక వెంకటపతి భవన్ లో సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో మార్పుల వెంకటరెడ్డి,గాద జాలయ్య, కామేశ్వరరావు కొల్లా వెంకటేశ్వర్లు ఎర్రగుంట్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు 'వాగ్దేవి' విద్యార్థులు

విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గత నెల 30వ తేదీన అమరావతి ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అండర్ - 19 విభాగంలో తమ విద్యార్థులు కంచుపు అరవింద్, భోయన గోపి , రావిళ్ల వెంకట సాయి , ఎనుముల ఓంకార్ లు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కె. రామకోటేశ్వరరావు, కె.రాజేంద్ర ప్రసాద్, పి.కృష్ణారావు, పివి అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అభినందించారు.

వినుకొండలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావటం చేతగాని అసమర్థ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. 'మీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం శుక్రవారం 6వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు అయుబ్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించగా జీ.వి ఆంజనేయులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.



'సంకల్ప యాత్రకు అనుమతివ్వండి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్: జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వ సంకల్ప యాత్రకు అనుమతి ఇవ్వాలని జనసేన నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు డిమాండ్ చేశారు. సంకల్ప యాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జనసేన నాయకులు చేస్తున్న నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరింది. జనసేన కార్యాలయంలో నిరాహారదీక్షలు చేపట్టారు. నకరికల్లు జనసేన పార్టీ నాయకులు బొర్రా కు మద్దతుగా నిరాహారదీక్షల్లో పాల్గొన్నారు.వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, అన్నాబోయిన నరేంద్ర, ఇల్లా పూర్ణచంద్రరావు తదితరులు అప్పారావు కు సంఘీభావం తెలియజేశారు. నిరాహారదీక్షల్లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, బయ్యారపు నరసింహారావు, నాదెండ్ల నాగేశ్వరరావు, తాడువాయి లక్ష్మీ, మున్సిపల్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణకు ప్రణాళికాబద్ధ చర్యలు

క్లైమెంట్ ఫోరం సదస్సులో కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

కర్పన వ్యర్థాల నిర్వహణలో గుంటూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుందని, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, వ్యర్థాల సేకరణకు ఈ-ఆటోలను అందుబాటులోకి తెచ్చామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ది ఇంటర్నేషనల్ వియన్నా ఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆస్ట్రియా రాజధాని వియన్నాలో శుక్రవారం జరిగిన సొల్యూషన్ సెషన్‌లో పాల్గొన్న నగర కమిషనర్ గుంటూరులో ఘన వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న ఆధునిక విధానాలను వివరించి, అనంతరం బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కర్పన వ్యర్థాల నిర్వహణ అనేది వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతో కీలకమని, అందుకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో 500 కిలో వాట్ల సామర్థ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను నగరంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన ఈ-ఆటోలకు చార్జింగ్‌కు ఉపయోగిస్తున్నామని తెలిపారు. నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను సాంకేతిక విదానం ద్వారా నిర్వహణ చేయడం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ దిశగా కషి చేస్తున్నామన్నారు. డంపింగ్ యార్డుల్లో గతంలో ఉన్న వ్యర్థాలను బయో మైనింగ్ విధానం ద్వారా ప్రాసెసింగ్ చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న వినూత్న విధానాలకు జాతీయ స్థాయిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో వచ్చిన గుర్తింపును వివరించారు. రానున్న రోజుల్లో నగర ప్రజల సహకారం, భాగస్వామ్యంతో వ్యర్థాల నిర్వహణ మరింత పగడ్బందీగా చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం వియన్నాలోని బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించి ప్లాంట్ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న నగర కమిషనర్

మాట్లాడుతున్న నగర కమిషనర్ భాస్కర్

ఓటర్ల జాబితాపై నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల ముసాయిదా జాబితాపై శని, ఆదివారాల్లో జరిగే స్పెషల్ క్యాంపెయిన్‌లో బిఎల్‌ఓలు విధిగా పోలింగ్ బూత్‌లలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు పాల్గొనాలని బిఎల్వోలను నగర ఇన్‌ఛార్జి కమిషనర్ పివికె భాస్కర్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బిఎల్‌వోలు, సూపర్వైజరీ అధికారులకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని 532 పోలింగ్ బూత్‌లో శని, ఆదివారాల్లో నిర్దేశించిన సమయంలో విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. బూత్‌లలో ప్రజల నుండి నూతన ఓటుకు దరఖాస్తులు, ఓటర్ కార్డ్‌లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పులకు దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ఇన్‌ఛార్జి) సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ, సూపరింటెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

సురక్ష క్యాంపున్‌ను సందర్శించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసా లభిస్తుందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయడు అన్నారు. శుక్రవారం గుంటూరు నగరంలోని ఆర్.అగ్రహారం ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మేయర్ సందర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, యం.హెచ్.ఓ భాను ప్రకాష్ నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రిపోర్ట్, కిట్‌ను అందచేస్తున్న మేయర్

ఎంటిఎంసి పరిధిలో ఉద్యోగులకు హెచ్‌ఆర్ఎ పెంపుపై హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటిఎంసి) పరిధిలో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 16 శాతం హెచ్‌ఆర్ఎ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థగా 2020లో ఏర్పడిన నాటి నుంచి నగరపాలక సంస్థలో పని చేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 12శాతం హెచ్‌ఆర్ఏను 16 శాతానికి పెంచాలని వివిధ రూపాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చొరవతో తమ సమస్య పరిష్కారమైందన్నారు.

నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు వేల నుండి 4500 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీవో వల్ల లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో వల్ల నగరపాలక సంస్థలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గతంలో కంటే రూ.2 వేల నుండి రూ.7 వేల వరకు అదనంగా హెచ్‌ఆర్ఏ పొందనున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ కార్యదర్శి డి.బాలనాగేశ్వరరావు, నాయకులు ఎ.శ్రీనివాసరావు, జి.నాగబ్రహ్మం, ఎన్.సాగర్ పాల్గొన్నారు.

వర్సిటీలో వచ్చేనెల జాతీయస్థాయి ఫైన్‌ఆర్ట్స్ ఫెస్ట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 1, 2 తేదీల్లో ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్‌ఫెస్ట్-2023ను నిర్వహిస్తున్నట్లు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఫెస్ట్‌కు సంబంధించి పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఫెస్ట్‌లో ఎగ్జిబిషన్‌తోపాటు పెయింటింగ్ కాంపిటీషన్స్ కూడా జరుగుతాయని చెప్పారు. రెండ్రోజులపాటు జరిగే కార్యక్రమంలో అఖిల భారత స్థాయిలో వివిధ విశ్వ విద్యాలయాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు తమ కళాకృతులను ప్రదర్శించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ కలశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.స్వరూపారాణి, ఫైనాన్స్ విభాగం కో-ఆర్డినేటర్ బి.శేఖర్‌బాబు, అధ్యాపకులు డాక్టర్ షకీలా నూర్‌బాషా, పి.దేవకాంత్, బి.జాన్ రత్నబాబు, ఫైన్ ఆర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్.వాగ్దేవి, వైస్ ప్రెసిడెంట్ కె.రాము, బి.పవన్ కుమార్, కె.వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

9న ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక యాత్ర

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎవికె సుజాత తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), 100 దేశాల తెలుగు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుండి రెండేళ్లపాటు 'వందే విశ్వమాతరం' పేరుతో నిర్వహించనున్న సాహిత్య, సాంస్కృతిక, సామాజిక, శాంతి ప్రపంచ యాత్ర మహా అక్షరయజ్ఞం బోట్స్‌వాన దేశంలో ప్రారంభమవుతుందని నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏవీకే సుజాత తెలిపారు. స్థానిక బందావన్ గార్డెన్స్ నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యాలయంలో, తానా వెలువరించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వేదాల విజయలక్ష్మి మాట్లాడుతూ తానా అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు వెలుగుల సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ విశ్వశాంతి, విశ్వ మానవ సౌగ్రాతత్వం, పర్యావరణ పరిరక్షణ, మానవీయ విలువలు వంటి బృహత్ లక్ష్యాలతో ఈ మహాయజ్ఞం ప్రారంభిస్తారని చెప్పారు. 2023 నవంబర్ 9 నుండి 2025 నవంబర్ 8వ తేదీ వరకు రెండేళ్లపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో నరసం సభ్యులు ఆర్.హైమావతి, వి.హరిణికృష్ణ, ఆర్.నాగవైష్ణవి పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి కుర్చీల అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీలోని డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు స్థానిక గంగా భగీరథ సగర సంఘం ప్రధాన కార్యదర్శి జుట్రూ ఏడుకొండలు ఆధ్వర్యంలో కలవకొల్లు శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో 25 కుర్చీలను సమకూర్చారు. ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్‌సిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరావు హాజరై హెల్త్ సెంటర్ సిబ్బందికి కుర్చీలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పి.సాంబశివరావు, నాయకులు కె.కోటేశ్వరరావు, గోపిబాబు, డి.సోములు, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ లో వైద్యులు

కొనసాగుతున్న సురక్ష వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పట్టణంలో కొనసాగుతున్నాయి. స్థానిక సుల్తానాబాద్ ఆర్ సిఎం ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ వి.మహిత, డాక్టర్ వేముల ప్రియాంక, డాక్టర్ వరుణ్ కుమార్, డాక్టర్ మౌనిక పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జనరల్ ఓపీ 182 మంది, ఆప్తమాలజి 49, సైకియాట్రిక్ 36, జనరల్ మెడిసిన్ 34, ఇఎన్‌టి 15, ఆప్తోమెట్రీషియన్ 140గా నమోదైంది. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని వైద్యాధికారి డాక్టర్ మహిత పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ ఆర్.కవితా భాయ్, సచివాలయ అడ్మిన్ పి.రాజకుమార్, డిపిఎమ్ఒ జె.శ్యామ్, వైద్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, ఎస్.ఉమాకాంత్, సూపర్వైజర్ బి.మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, భాషీద్, టీబీ సూపర్వైజర్ పి.రవికుమార్, వెంకటేశ్వరమ్మ, సత్యం, ఎఎన్‌ఎం రాణి, ఆశా కార్యకర్త లీలావతిభాయ్, సుజాత భాయ్ పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు వేజెండ్ల విద్యార్థినులు

ప్రజాశక్తి - చేబ్రోలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు వేజెండ్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం టి.విజయశ్రీ శుక్రవారం తెలిపారు. గతనెలలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు బేచి సునీత, షేక్ రేష్మా, పి.బాలనాగ శ్రావ్య ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. 4, 5, 6 తేదీల్లో తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వీరితోపాటు శిక్షణిచ్చిన పిఇటి టి.వెంకటేశ్వరరావును ఉపాధ్యాయులు అభినందించారు.

చనిపోయిన కార్మికుడు, ఆందోళన చేస్తున్న నాయకులు

భవనంపై నుండి జారిపడి కార్మికుడు మృతి

న్యాయం చేయాలని సిఐటియు ఆందోళన - రూ.8 లక్షల పరిహారానికి అంగీకారం

ప్రజాశక్తి-గుంటూరు

యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి జారిపడి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. నాయకుల వివరాల ప్రకారం... మంగళ్‌దాస్ నగర్‌లోని ఓమేగా హాస్పిటల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో, నాలుగో అంతస్తులో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో తాపీ మేస్త్రీ బూర్లి శ్రీనివాసరావు (36) సెంట్రింగ్‌కు తూకం వేస్తూ జారి కిందపడి చనిపోయాడు. సదరు కార్మికుడి సొంత జిల్లా విజయనగరం. జీవనోపాధి కోసం గుంటూరు వచ్చి తాపీ పనిచేసుకుంటున్నాడు. కార్మికుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న యూనియన్ నాయకులు కార్మికుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలని అపార్ట్‌మెంట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కార్మికుడు చనిపోయారని అన్నారు. నిర్మాణ సమయంలో కార్మికులకు రక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. లాభాలే ధ్యేయంగా భావిస్తూ సౌకర్యాలు కల్పించకపోవటం వల్ల కార్మికులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ చర్యలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయటంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరించటం వల్ల ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. మరోవైపు వైయస్సార్ బీమా పేరుతో ప్రచారం చేస్తున్నారే తప్ప చనిపోయిన కార్మికుడికి పరిహారం అందించట్లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబానికి పరిహారం ఇవ్వాలని, కార్మికుడి పిల్లల చదువుకు అయ్యే ఖర్చులను భరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును సక్రమంగా పనిచేయించి, కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సిఐటియు నగర కార్యదర్శి శ్రీనివాస్, నగర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాలరావు, జీవన్, శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పాల్గొన్నారు.

పరిహారానికి అంగీకారం

ఇదిలా ఉండగా ఆందోళనకు భవన యాజమాన్యం దిగివచ్చింది. నాయకులతో చర్చించి మృతుని కుటుంబానికి రూ.8 లక్షల పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతోపాటు మృతుని స్వస్థలానికి మృతదేహాన్ని తరలించేందుకు రూ.15 వేలనూ ఇవ్వడానికి అంగీకరించింది. దీంతో ఆందోళన ముగిసింది.

విజయ వెంకటేశ్వర పత్తి మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల - సత్తెనపల్లి రోడ్‌లోని శ్రీ విజయ వెంకటేశ్వర పత్తి మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఫిరంగిపురం మార్కెట్ యార్డ్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. నాణ్యత గల పత్తికి క్వింటాళ్ రూ.7020 చొప్పున సిసిఐ కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలల్లో తమ పొలాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకుని, వాటి ఆధారంగా సిసిఐకు పత్తిని తీసుకురవాలని సూచించారు.

బహుమతిని అందుకుంటున్న మొదటి స్థానంలో నిలిచిన అనంతపురం జిల్లాజట్టు

ఫుట్‌బాల్ విజేతగా అనంతపురం జిల్లా

రెండు, మూడు స్థానాల్లో సత్యసాయి, కడప జిల్లాలు - వర్సిటీలో ముగిసిన అంతర్‌జిల్లా పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ సంఘం సహకారంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళల అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిలవగా తర్వాతి రెండు స్థానాలను సత్యసాయి జిల్లా, కడప జిల్లాలు సాధించాయి. బహుమతులను ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించడానికి వర్సిటీ సిద్ధంగా ఉందని ప్రకటించారు. క్రీడల్లో అత్యున్నత మౌలిక సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని చెప్పారు. క్రీడ వసతి గృహం, ఆధునిక సింథటిక్ ట్రాక్, అవుట్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ జిమ్, యోగ సెంటర్ వంటివి ఉన్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్రీయ, జోనల్ స్థాయి క్రీడా పోటీలెన్నో నిర్వహించామని గుర్తు చేశారు. ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడల నిర్వహణలో యూనివర్సిటీ సహకారం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్‌డి సిరాజుద్దీన్, ఫుట్ బాల్ పూర్వ శిక్షకులు సుధాకర్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, వ్యాయామ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయకేంద్రాలకు సింగిల్ డెస్క్ ద్వారా లైసెన్సులు

ప్రజాశక్తి-తెనాలి

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

దీపావళి సందర్భంగా టపాసుల విక్రయంలో కచ్చితమైన నిబంధనలు పాటించాలని సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ అన్నారు. టపాసుల విక్రయానికి షాపుల కేటాయింపు, వ్యాపారులు తీసుకోవాల్సిన టెంపరరీ లైసెన్సులపై అధికారులతో శుక్రవారం సమీక్షించారు. అగ్నిమాపకం, మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, సేల్స్‌ట్యాక్స్ విభాగాలతో నిర్వహించిన సమీక్షలో షాపులకు అనువైన ప్రాంతాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాపారులు పాటించాల్సిన నిబంధనలపై చర్చించారు. దీపావళి టపాసుల విక్రయానికి వ్యాపారులు కచ్చితంగా లైసెన్సు పొందాలన్నారు. అగ్నిమాపక శాఖ నుంచి నోఅబ్జక్షన్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, నిర్ధేశిత చలానా వంటివి చెల్లించటం ద్వారా టపాసుల విక్రయానికి తాత్కాలిక లైసెన్సు మంజూరు చేస్తారని చెప్పారు. వ్యాపారుల సౌలభ్యం కోసం టెంపరరీ లైసెన్సులు పొందేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సింగిల్ డెస్క్ ఏర్పాటు చేశామని, తాలూకా జూనియర్ కళాశాలతో పాటు పట్టణంలో మరికొన్ని ప్రాంతాలను టపాసుల విక్రయాల షాపుల కేటాయింపుకు పరిశీలించాల్సి ఉందని అన్నారు. పట్టణంతో పాటు కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, చేబ్రోలు, పొన్నూరులో కూడా షాపుల నిర్వహణకు పరిశీలించి, లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు. షాపులకు 50 మీటర్ల లోపు నివాసిత ప్రాంతాలు ఉండకూడదని, షాపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యాపారులకు సూచించనట్లు చెప్పారు. సమావేశంలో డీఎస్పీ బి.జనార్ధన రావు, తహశీల్దార్ కె.రవిబాబు, కమిషనర్ ఎం.జస్వంతరావు, పట్టణ ప్రణాళికా విభాగం ఏసిపి2 ఎల్ఎస్ సుబ్బారావు, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.